సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 01, మార్చి 2024 పేజీలు - 8

# నెల రోజుల పాటు 30,03(ఎ) పోలీస్ యాక్ట్

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఐపీఎస్

నల్గొండ జిల్లా బ్యూరో

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని మార్చి 1వ తేది నుండి 30 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీస్ యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పి సోమవారం ఒక ప్రకటణలో తెలిపారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకొలు, నిరసనలు,ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం క ల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# మార్చి-3వ తేదిన పల్స్ పోలీయో చుక్కలు

## - కలెక్టర్ హనుమంతు కే.జెండగే



భువనగిరి మేజర్‌న్యూస్ః ఈనెల 3వ తేదిన జిల్లా వ్యాప్తంగా 0-5 పిల్లలకు పల్స్ పోలీయో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కాన్ఫరేన్స్ హల్‌లో పోలీయో చుక్కలు వేసి సంబందిత శాఖ అధికారులతో కలసి సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటలాడుతు వచ్చే మార్చి-3 వ తేది జాతీయ పోలియో దినోత్సవంను పురష్కరించుకుని జిల్లా పోలియో కార్యక్రమమును విజయవంతం చేయాలని కోరారు. జిల్లా 63,405మంది చిన్నారులను గుర్తించడం జరిగినదని తెల్పారు. వీరందరికి 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిదిలో 420 పోలియో కేంద్రాల ద్వార 1680మంది సిబ్బందిచే 68 మంది రూట్ సూపర్‌వైజర్లను నియమించడం జరిగినదని తెల్పారు. 56 మోబైల్ టీంలు పని చేస్తాయని,వీటితో పాటు బస్‌స్టాండ్,రైల్వే స్టేషన్లు, జనసముహాలు అధికంగా ఉండే 17 ట్రాన్సిస్టి ప్రాంతాలను గుర్తించడం జరిగినదని తెల్పారు. 319 రిస్కి ఎరియాలను గుర్తించం కూడ జరిగినదని తెల్పారు. 3వ తేది తరువాత 4,5 తేదిలలో పోలియో చుక్కలు వేసి పోలియో నుండి చిన్నారులను కాపాడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. పరిపూర్ణ చారి,జిల్లా పరిషత్ సిఈవో శోభారాణి,జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ వంశీ కృష్ణ,జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, అధికారులు పాల్గోన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి



తిరుమలగిరి సాగర్ మేజర్ న్యూస్ః మండల కేంద్రంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా మంజూరైనటువంటి నిధులతో సీసీ రోడ్ల పనులను నాగార్జునాసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గానికి అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి తీసుకొస్తానని, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దిలీప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శాగం రాఘవరెడ్డి, శాగం పెద్దిరెడ్డి, శాగం నాగిరెడ్డి, శాగం శ్రవణ్, ఎస్.కె. రహమతుల్లా, పసుపులేటి కృష్ణ, అనుముల అంజి, కలసాని చంద్రశేఖర్, భాస్కర్‌రెడ్డి, కృష్ణ, లింగారెడ్డి, వీరారెడ్డి, సైదిరెడ్డి, ఎల్లయ్య, కళమ్మ, సాలయ్య, ఎల్ రాజు పాల్గొన్నారు.

# బీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

## ఎమ్మెల్యే పద్మావతి







కోదాడ, మేజర్ న్యూస్ : బీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తమ్మర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే పద్మావతి చేతుల మీదుగా స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, బీవీఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, ప్రమోద్ రెడ్డి, ఎంఈఓ సలీం షరీఫ్, కౌన్సిలర్ సామినేని నరేష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆలయంలో నిత్యారాధనలు 8లో

# బిజెపి విజయసంకల్ప సభను జయప్రదం చేయండి

## - నాగం వర్షిత్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ రేపు నల్లగొండ నియోజకవర్గంలో బిజెపి విజయ సంకల్పయాత్ర ప్రారంభం అవుతుంది. ఈ యాత్రలో భాగంగా నకిరేకల్ మీదుగా నల్లగొండ పట్టణంలోకి ఈ బస్సు యాత్ర ప్రవేశిస్తుంది పానగల్లు బైపాస్ నుండి పెద్ద గడియారం సెంటర్ వరకు భారీ భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలికి యాత్ర ముందుకు సాగుతుంది స్థానిక పెద్ద గడియారం సెంటర్లో విజయసంకల్ప సభను నిర్వహించడం జరుగుతుంది ఈ సభకు ముఖ్య అతిథిగా ఉత్తర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పతాక్ విచ్చేసి పాల్గొంటున్నారు బిజెపి తెలంగాణ రాష్ట్ర పార్టీ నాయకులు పాల్గొంటారు. ఈ సభను విజయవంతం విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి బిజెపి జిల్లా కార్యదర్శి మండల వెంకన్న, అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి




మీడియా ఇంచార్జ్ పెరిక మునికుమార్, యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి పజూరి వెంకట్ రెడ్డి, పిన్నింటి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# హాలియా మున్సిపాలిటీలో నెగ్గిన అవిశ్వాసం



మిర్యాలగూడ ఆర్డీవో చెన్నయ్య



హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని. హాలియా పురుపాలక సంఘం చైర్మన్ వెంపటి పార్వతమ్మ, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్ లపై అవిశ్వాస తీర్మానం నెగ్గినది. మిర్యాలగూడ ఆర్డీవో చెన్నయ్య పర్యవేక్షణలో అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగినది. హాలియా మున్సిపాలిటీలో మొత్తం కౌన్సిలర్లు 12 మంది ఉండగా చైర్మన్, వైస్ చైర్మన్ ఇద్దరు గైరాజర్ అయినారు. పదిమంది మెజార్టీ కౌన్సిలర్లు, అవిశ్వాసానికి మద్దతు పలికారు. మిర్యాలగూడ ఆర్డీవో సమక్షంలో బలపరీక్ష పెట్టగా అవిశ్వాస తీర్మానం నెగ్గడం జరిగినది. ఆర్డీవో చెన్నయ్య హాలియా మున్సిపాలిటీ చైర్ పర్సన్ వెంపటి పార్వతమ్మ, వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్ ఇద్దరి పదవులు కోల్పోయారు అని ప్రకటించారు. 15 రోజులు తర్వాత నూతన చైర్మన్, వైస్ చైర్మన్ ను ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. హాలియా మున్సిపాలిటీనీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. తదనంతరం అవిశ్వాసం నెగ్గిన కౌన్సిలర్లు ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిని కలిసి సంతోషం వ్యక్తం చేశారు.

సూర్య


# పేపర్ రీసైక్లింగ్ గురించి విద్యార్థులకు అవగాహన

## రెయిన్‌బో స్కూల్లో సైన్స్ ఫెయిర్ వేడుకలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్‌లోని రెయిన్బో స్కూల్లో సైన్స్ ఫెయిర్ సందర్భంగా ఎనిమిదో తరగతి విద్యార్థి ఆఫ్రిన్, పేపర్ రీసైక్లింగ్ చేసి దాన్ని ఏ విధంగా వాడాలో విద్యార్థులకు అధ్యాపకులకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఇలాంటి ఎక్స్పెరిమెంట్స్ చేయడం వల్ల విద్యార్థులలో నైపుణ్యత పెరుగుతుందని భవిష్యత్తులో ఒక మంచి పొజిషన్లో ఉంటారని డైరెక్టర్. కాజా నవాజ్, ప్రిన్సిపాల్ వీరేశం తెలిపారు.

# భువనగిరి పార్లమెంట్ టికెట్‌ను చెవిటి వెంకన్నకు ఇవ్వాలి

## పిఏసిఎస్ డైరెక్టర్ పసుల వెంకన్న యాదవ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్ టికెట్‌ను బీసీ బిడ్డ అయిన చెవిటి వెంకన్న యాదవ్‌కు ఇవ్వాలని పిఏసిఎస్ డైరెక్టర్ పసుల వెంకన్న యాదవ్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రైతుబిడ్డ, కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని దశాబ్దాల కాలంగా పార్టీ నిర్మాణం కోసం ప్రాణాలను సైతం అడ్డుపెట్టి నిరంతరం ప్రజాసమస్యల కొరకై, ప్రజల అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్న చెవిటి వెంకన్న యాదవ్‌కు ఎంపీ టికెట్‌ను కేటాయించాలని అన్నారు. ఈ విషయమై మండల యాదవ సంఘం నాయకులంతా సమావేశమై వెంకన్న యాదవ్ టికెట్ కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సహకరించాలని, టికెట్ కేటాయిస్తే యాదవులంతా ఐక్యంగా పని పనిచేసి భువనగిరి నియోజకవర్గ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను మరొకసారి ఎగరవేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పసుల సుధాకర్ యాదవ్, పసుల రవి యాదవ్, అవిలయ్య యాదవ్, కొమరయ్య యాదవ్, మల్లయ్య యాదవ్, కొంగల నరేష్ యాదవ్, మల్లయ్య, అవిలయ్య, లింగమల్లు, వెంకన్న యాదవ్, రాజు యాదవ్, యాదగిరి, అంజి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్రీనివాస్ గౌడ్‌కి ఘన సన్మానం




శాలీగౌరారం, మేజర్ న్యూస్ : మండలంలోని తుడిమిడి గ్రామానికి చెందిన డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. అనేక సర్జరీలు చేసి ప్రాణదాతగా నిలిచిన శ్రీనివాస్ గౌడ్‌ను ప్రజలు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పవన్ సాయి హాస్పిటల్‌లో పనిచేస్తూ వైద్యం చేస్తున్న ఆర్థోపెడిక్ డాక్టర్ శ్రీనివాస్ గౌడ్‌ను కొనియాడారు. బొల్లేపల్లి స్వామి గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన జంటను ఆశీర్వదించిన సూర్యాపేట జిల్లా ఒబిసి చైర్మన్ శెట్టి రామచంద్రరావు



మేళ్లచెరువు మేజర్ న్యూస్: గురువారం నాడు మేళ్లచెరువు మండల కేంద్రంలో మొర్తాల శంకరమ్మ కుమారుడి వివాహం శ్రీ కస్తూరి వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జరిగింది. ఈ వివాహానికి సూర్యాపేట జిల్లా ఒబిసి చైర్మన్ శెట్టి రామచంద్రరావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముడెం రామలింగారెడ్డి, గ్రామ ప్రధాన కార్యదర్శి, ముడెం శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ అన్నెం శంబిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని

# ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం




మోత్కూర్ మేజర్ న్యూస్: మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓగా ఎ. రక్షిత, ఎంఈవోగా జి.వాత్సల్య, ప్రధానోపాధ్యాయులుగా బి. శ్రీలత, ఉపాధ్యాయులు మానసం రాఖేష్, లోకేష్, యశ్వంత్, చరణ్, అమ్రుత్, మధు, అరవింద్, త్రిశాంత్ గెటప్‌లలో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్ రవిందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అరుణాదేవి, లలిత, సౌజన్య, జ్యోతి, రజిత, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అపరాధ రుసుముపై 90శాతం మాఫీ

## – మున్సిపాల్ కమీషనర్



భువనగిరి మేజర్‌న్యూస్:భువనగిరి మున్సిపాల్ పురపాలక సంఘం పట్టణ ప్రజలకు తాము చెల్లించే ఆస్తి పన్నుపై 90శాతం అపరాధ రుసుమును తగ్గించినదని భువనగిరి మున్సిపాల్ కమీషనర్ తెల్పారు.ఈ అవకాశంను భువనగిరి మున్సిపాల్ పరిదిలోని 35 వార్డు ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేరుకు పోయిన ఆస్తీ పన్నుపై జీవో నెంబరు 101 తేది 28.02.2024 విడుదల జేసినదని తెల్పారు.ఈ అవకాశంను పట్టణ ప్రజలు ఒన్‌టైం స్కీమ్ కింద మీ మీ బాకాయలను కట్టుకోవాలని కోరారు.పన్నులు చేల్లించి భువనగిరి పట్టణ అబివృద్ధికి సహకరించాలని కోరారు.

# ఆస్తి పన్ను వడ్డీపై 90% రాయితీ వినియోగించుకోవాలి

మోత్కూర్ మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆస్తి పన్ను వడ్డీపై 90% రాయితీ సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. గృహ యజమానులు తమకు గల ఇంటి పనులు బకాయిలను మొత్తం చెల్లించినచో వడ్డీ పై 90% రాయితీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# 8వ వార్డు ప్రజలకు నీరు అందించిన కౌన్సిలర్ పంగరెక్క స్వామి



భువనగిరి మేజర్‌న్యూస్ : భువనగిరి మున్సిపాలిటి పరిది లోని 8వ వార్డులో మంచి నీటి బోరు మోటర్ చెడిపోవడంతో, దాని స్దానంలో దానిని రిపేరు చేయించి వార్డు ప్రజలకు మంచి నీటిని అందించిన వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి మాటలాడుతు వెసవి రావడంతో వార్డు ప్రజలకు మంచి నీటిని అందించడంలో ,ప్రజలకు ఎప్పుడు చెరువలో ఉంటానని తెల్పారు.ముందు జాగ్రత్త చర్యలో భాగంగా వార్డులోని అన్ని మోటర్‌లు నడుస్తున్నాయో లేదో పరిశీలించడం జరిగినదని తెల్పారు.తన వంతుగా వార్డు ప్రజలకు సేవ చేయడంమే తన కర్తవ్యం అని తెల్పారు.

# నూతన వధూవరులను ఆశీర్వాదించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి



భువనగిరి మేజర్‌న్యూస్:తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కూతురి వివాహ వేడుకలలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పాల్గోన్ని నూతన వధూవరులను ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమములో పలువురు మంత్రులు,ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులు పాల్గోన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపిఓ లావుడి సూరా నాయక్



అడవిదేవులపల్లి మేజర్ న్యూస్ : గురువారం నాడు అడవిదేవుల పల్లిలో ఉపాధీ హామీ పథకంలో చేస్తున్న పంట కాలున పనిని ఎపివో లావుడి సూరా నయాక్ పరిశీలించి కూలీలు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వచ్చే వారం నుండి ఈ గ్రామ పంచాయతీలో 200 మందికి తగ్గకుండా పని పెట్టాలని ఆదేశించడం జరిగింది. ఆయన వెంట ఈసీ, టీఏ ఉన్నారు.

# అంతర్ రాష్ట్ర నిందితుల అరెస్ట్

నల్గొండ మేజర్ న్యూస్: పార్కింగ్ చేసి ఉన్న వాహనాలే టార్గెట్‌గా అద్దాలు పగలగొట్టి డబ్బులు దొంగింలించే ఇద్దరు అంతర్ రాష్ట్ర నిందుతులను అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుండి 2,77,000 రూపాయలను, రెండు సెల్ ఫోన్లు, ఒక ఎర్టిగా కారు, కొన్ని పనిముట్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వివరాలు పిట్ల మహేష్, ఆవుల రాకేష్ వీరిద్దరూ కప్రాలతిప్ప గ్రామం, బోగోల్ మండలం, నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్‌కి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. గురువారం నాడు బాదలాపురం బస్ స్టేజ్ వద్ద కోదాడ–జడ్చర్ల ఎన్‌హెచ్ 167 రోడ్డుపై వాహనాలు తనిఖీ చేస్తుండగా వీరు పట్టుబడ్డారు. కేసులను త్వతితగతిన చేధించి నిందితులను పట్టుకుని చోరి చేసిన సొత్తు రికవరీ చేసిన వీరబాబు సి.ఐ. మిర్యాలగూడ రూరల్, జి.సతీష్ ఎస్.ఐ మిర్యాలగూడ రూరల్, గిరి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, కె సైదులును డిఎస్పీ అభినందించారు.

# లెక్చరర్‌గా గురుకుల ఫలితాల్లో చిలుకూరు వాసి



చిలుకూర్ మేజర్ న్యూస్‌ః ప్రభుత్వం విడుదల చేసిన గురుకుల ఫలితాల్లో చిలుకూరు గ్రామానికి చెందిన మాదాసు పుష్పలత డిగ్రీ లెక్చరర్ జాబుకు ఎంపికైంది. చిలుకూరు గ్రామంకు చెందిన మాదాసు సైదులు, వినోదల కుమార్తె పుష్పలత ఇంటర్ వరకు గురుకుల పాఠశాల కళాశాలలోనే విద్యను అభ్యసించింది. గురుకుల డీగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా ఉద్యోగం సాధించింది. పుష్పలత లెక్చరర్ ఉద్యోగం సాధించడం పట్ల చిలుకూరు గ్రామవాసులు హర్షం వ్యక్తం చేశారు.

# రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు



చిలుకూర్ మేజర్ న్యూస్‌ః గ్రామాల్లో రేషన్ బియ్యంను లబ్ధిదారులు పక్కదారి పట్టిస్తే రేషన్‌కార్డు తొలగిస్తామని తహసిల్దార్ ధ్రువకుమార్ అన్నారు. తరలించే వారికి డీలర్లు లేదా ఎవరైనా సహకరించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సురభి రాంబాబు హెచ్చరించారు. గురువారం తహసిల్దార్ కార్యలయంలో డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు తమ రేషన్ పరిధిలోని లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేసేటప్పుడు జాగ్రతలు తెలియజేయాలని సూచించారు. రేషన్‌బియ్యంను అమ్మిన వారిపై అలాగే సహకరించిన చర్యలు తీసుకుంటామని లబ్ధిదారులను హెచ్చరించాలని డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే

కోదాడ, మేజర్ న్యూస్ : చిమిర్యాల 4వ వార్డులో రూ.10 లక్షల ఉపాధి హామీ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే పద్మావతి ప్రారంభించారు. ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జడ్పీటీసీ కృష్ణకుమారి శేషు, ఎంపీడీఓ రామచంద్రరావు, ఎంపీటీసీ కలకొండ సౌజన్య బాలకృష్ణ, తూమాటి వరప్రసాద్ రెడ్డి, రేపూరి వెంకటాచారి, రఘుపతి, వంగవీటి రామారావు, కొత్తా గురవయ్య, దామరచర్ల వీరప్రసాద్, మాజీ సర్పంచ్ కొండా శైలజ, కొండా పూర్ణ, రవి, బ్రహ్మయ్య, నరేందర్ పాల్గొన్నారు.





# ఉరి వేసుకుని గృహిణి ఆత్మహత్య

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం కురుమేడు గ్రామంలో గృహిణి ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తేదీ 28.02.2024 సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో కల్వకొల్లు స్రవంతి (28) మక్కపెల్లి గ్రామం, గుర్రంపోడు మండలం తన భర్తతో కలిసి కురుమేడులో ఉంటుంది.గత కొంత కాలంగా ఆరోగ్యం సరిగా లేకపోవడంతో కడుపునొప్పి భరించలేక తన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని చనిపోయినది. మృతురాలు తల్లి సూర్య నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్సై బి.యాదయ్య తెలిపారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చివేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. ఛత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హక్కుమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళు ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది. మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడీస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్శిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

## పోయినవి

గానూతుల సారిక తండ్రి గానూతుల సత్యనారాయణ రెడ్డి, Flat No.302 మహాలక్ష్మి నిలయం, రవీంద్రనగర్, నల్లగొండకు చెందిన ఒరిజినల్ సేల్ డీడ్ No. 107/2001 సైకిల్ మోటార్‌పై నల్లగొండలో వెల్తుండగా హైదరాబాద్ రోడ్డులో పోయినది. దొరికిన వారు ఈ క్రింది నెం.కు తెలియజేయగలరు. సెల్ : 9441484323.

సూర్య



# వృద్ధులకు వికలాంగులకు హైడ్రాలిక్ మిషన్ పై అవగాహన



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ వెంకటేశ్వర నగర్‌లోని ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో సైన్స్ ఫెయిర్ సందర్భంగా తొమ్మిదవ తరగతి విద్యార్థి రేవంత్ వృద్ధులు, వికలాంగులు వారు పడే అవస్థలను చూసి వారికి ఏదో చేయాలని కోరిక మేరకు, అధ్యాపకుల సూచన మేరకు పల్లె వెలుగు బస్సుల్లో హైడ్రాలిక్ ద్వారా వృద్ధులు వికలాంగులు ఏ విధంగా ఎక్కుతున్నారో కండ్లకు కట్టినట్టు అధ్యాపకులకు, విద్యార్థులకు, వివిధ పార్టీల నాయకులకు సూచించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఉన్నదని దీనిపై ప్రభుత్వము దృష్టికి తీసుకెళ్తామని పలువురు నాయకులు అన్నారు. డైరెక్టర్ కాజ నవాజ్, ప్రిన్సిపాల్ వీరేశం, మాల్ ఉడిపి హోటల్ యజమాని మంజు దంపతులు, పలువురు నాయకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అభినందించారు.

# మహాశివరాత్రి జాతర పనులను సమీక్షించిన కలెక్టర్



మేళ్లచెరువు మేజర్ న్యూస్‌: గురువారం నాడు మహాశివరాత్రి జాతర పనులను సమీక్షించిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు, అధికారులు, మేళ్లచెరువు ఎంపీపీ కొట్టె పద్మ, సైదేశ్వర రావు, జెడ్పీటిసి పద్మ, గోవింద రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కాకునూరు భాస్కర్‌రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ శంబిరెడ్డి, వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల కెమిస్ట్రీ లెక్చరర్‌గా తిమ్మాపురం వాసి



చివ్వెంల మేజర్ న్యూస్‌: మండల పరిధిలోరి తిమ్మాపురం గ్రామానికి చెందిన గన్నేర్ల సైదాచారి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డిగ్రీ కళాశాల లో కెమిస్ట్రీ లెక్చరర్ పోస్టుకు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అతని గురువారం ఘనంగా సన్మానించారు. చిన్నప్పటి నుంచి కష్టపడి ప్రభుత్వం ఉద్యోగం సంపాదించాలని లక్ష్యంతో కష్టపడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ లెక్చరర్‌గా ఎంపిక అవ్వడంతో అతన్ని గ్రామస్తులు, బంధుమిత్రులు వారి నివాసంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఉన్న సమాజంలో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం చాల కష్టమని ఎంతో కష్టపడి చదివితేనే ఇలాంటి ఉద్యోగాలకు ఎంపిక కావడం కష్టమన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటచారి, మధుసూధన్ రెడ్డి, లలిత్ కుమార్, సురేష్, సంజీవరెడ్డి, నాగరాజు తదితరులు అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్‌లో చేరిన వైస్ చైర్మన్ బుడిగం నరేష్

## ఆహ్వానం పలికిన ఎమ్మెల్యే పద్మావతి



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : కోదాడ పీఏసీఎస్ వైస్ చైర్మన్ బుడిగం నరేష్ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పద్మావతి ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. ఆయనతో పాటు పలువురు నాయకులు నజీర్, సాయి, లక్ష్మీనారాయణ, ఉమా మహేష్, ఆనంద్, శివ, రఘు, గోపి, శ్రీకాంత్, శ్రీధర్, మున్నా తదితరులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రామారావు, పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# స్నూకర్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత

## అబ్దుల్ మాలిక్



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : స్నూకర్ టోర్నమెంట్ విజేతలకు పార్లర్ నిర్వాహకుడు అబ్దుల్ మాలిక్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మాగి గోపి, చింతల సీతారామరాజులకు బహుమతులు అందించి అభినందించారు. చౌడ హనుమంతరావు, గద్దె నరేందర్ బహుమతులకు దాతలుగా వ్యవహరించారు. నరేష్ నాయుడు, రచ్చ సుందర్, చిన్న గోపయ్య, జావిద్ పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని దోచుకుంది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

మర్రిగూడ మేజర్ న్యూస్‌: విద్యార్థుల ఆత్మ బలిదానం వల్ల ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటంపేట బాలయ్య అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ కుటుంబ అవినీతి పాలనకు పరాకాష్ట మేడిగడ్డ ప్రాజెక్ట్ అని విమర్శించారు. ఆరు ల క్షల కోట్ల పైచిలుకు రాష్ట్రాన్ని అప్పుల కూపంలోకి నెట్టివేసారని ఆయన ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పకడ్బందీగా అమలు చేస్తుంటే బురదజల్లే ప్రయత్నం చేస్తున్న దుర్మార్గపు నాయకులు కేసీఆర్ అని ఆయన విమర్శించారు. మునుగోడు నియోజకవర్గంలో గత ప్రభుత్వం చేసిన అక్రమ భూకబ్జాలను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వెలికతీస్తారని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు మెండు దీపికా రెడ్డి, జమ్ముల వెంకటేష్ గౌడ్, సత్తిరెడ్డి, మాధగోని శ్రీనివాస్, సిరిపంగి శీను, పగలగిరి తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ డిగ్రీ కళాశాలల సమస్యలపై మంత్రి ఉత్తమ్‌కి వినతి



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : ప్రైవేట్ డిగ్రీ కళాశాలల సమస్యలపై గింజల రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, కెపిబివి కుమార్‌లు మంత్రి ఉత్తమ్‌కి వివరించారు. మంత్రి చొరవ చూపి పరిష్కరించాలని విన్నవించారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ సానుకూలంగా స్పందించారన్నారు.

# ఏఎమ్మార్పీ వరద కాలువకు నీటి విడుదల చేయాలి



నాగార్జునాసాగర్ మేజర్ న్యూస్‌: ఏఎమ్మార్పీ వరద కాలువలకు నీటి విడుదల చేయాలని కోరుతూ సీపీఎం అనుబంధ ప్రజా సంఘాల నాయకులు ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిని గురువారం నాగార్జునాసాగర్ హిల్‌కాలనీలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం పలువురు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా నియోజకవర్గంలోని పలు గ్రామాలలో భూగర్బ జలాలు అడుగంటి తాగునీటికి ఇబ్బంది ఎదురవుతుందని నియోజకవర్గంలో పదివలే ఎకరాలకు పైచిలుకు పండ్ల తోటలు ఉన్నాయని, బావులు బోర్ల కింద వరిచేలు వేశాలు అని అన్నారు. వారం రోజులపాటు నీటిని విడుదల చేయించాలని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డిని కోరారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్ రెడ్డి నాగిరెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్ రెడ్డి సిఐటియు జిల్లా నాయకులు ఎస్కే బషీర్, కెవిపిఎస్ జిల్లా నాయకలు దొంతాల నాగార్జున, రైతులు నరేష్, బీమా, హాతిరాం, పాండు శంకర్ తదితరులు ఉన్నారు.

# ఇరిగేషన్ డీఈపై కేసు నమోదు చేయాలని జర్నలిస్టుల డిమాండ్



నాగారం మేజర్ న్యూస్‌: విలేకర్లను దూషించి దాడులకు ప్రేరేపించిన ఇరిగేషన్ శాఖ డిఈ పిచ్చయపై తక్షణ మే కేసు నమోదు చేయాలని తక్షణమే కేసు నమోదు చేయాలని జర్నలిస్టులు డిమాండ్‌చేశారు. మీడియాపై దాడులకు నిరసనగా గురువారం నాగారం మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలు ధరించి ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ల క్ష్మణ్ మాట్లాడుతూ నాగారం మండలంలో జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్ధమాన్‌కోట గ్రామంలోని పెద్దిన్ చెరువు పరిశీలన సందర్భంగా ఇరిగేషన్ డిఈ పిచ్చయ్య వ్యవహరించిన తీరు అనుమానాలతకు తావిస్తోందన్నారు. విచారణ పూర్తి కాకుండానే కాంట్రాక్టరుకు వత్తాసు పలుకుతూ విలేఖర్లను కించపరడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొడవకంటి వెంకన్న, ఎల్మకంటి నరేష్, వంగూరి అంజయ్య, పోర్ల మహేందర్, నీరటి జోసెఫ్, బట్టు ఆంజనేయులు, గుండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రీషుని సేవలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు తెలంగాణ ప్రభుత్వ సీఎం సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి.ఆయనకు మొదటగా ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక ఆశీర్వచనం చేసిన ఆలయఅర్చకులు.గర్భాలయంలో స్వయంభూ మూర్తులను దర్శించుకొని కుటుంబ సభ్యులతో కలసి ఆలయ ముఖ మండపంలో,సువర్ణ పుష్పార్చన పూజలో పాల్గొన్నారు.ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం అద్దాల మండపం వద్ద వేద ఆశీర్వాదం చేసిన ఆలయ అర్చకులు.ఆలయ ఈఓ రామకృష్ణారావు స్వామివారి లడ్డు ప్రసాదం అందజేశారు.

# అధ్యక్షుడిగా పసుపునూటి మురళి





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన అధ్యక్షుడిగా పసుపునూటి మురళి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం లోని ప్రధాన రహదారి వెంట ఉన్న మడిగెలను తొలగించడంతో తాము ఉపాధిని కోల్పోయామ న్నారు. యాదాద్రి కళ్యాణ కట్టలో మరి కొంత మందికి ఉపాధి మార్గం చూపాలని ఆయన గురు వారం ఈవోకు వినతి పత్రం అందజేశారు.

# స్వల్పకాలిక రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## పిఏసిఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా అతి తక్కువ వడ్డీ రేటుతో లభించే స్వల్పకాలిక వ్యవసాయ రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయంలో మాట్లాడు తూ సంఘానికి నాబార్డు ద్వారా 15 లక్షల రూపాయలు మంజూరు అయినాయని వీటిని వ్యవసాయ స్వల్ప కాలిక రుణాలను ఇచ్చేందుకు సంఘంలోని కార్యవర్గ సభ్యులచే తీర్మానం చెయ్యనైనదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యనిర్వహణ అధికారి సమ్మెట వెంకన్న, సొసైటీ డైరెక్టర్లు కాసోజు మదనాచారి, తొట్ల లక్ష్మయ్య, ఏలేటి నారాయణ రెడ్డి, మాతంగి వెంకన్న, లింగయ్య, సంజీవ రెడ్డి, మల్లయ్య, కార్యాలయ సిబ్బంది యాస రజిత, గణేష్, రవి పాల్గొన్నారు.



# జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో వార్షికోత్సవాలు

## పాల్గొన్న ఎంపీపీ చీర శ్రీశైలం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఎంపీపీ చీర శ్రీశైలం విజ్ఞప్తి చేశారు. యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో గురువారం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించినటువంటి సాంస్కృతి కార్యక్రమాలలో పాల్గొని జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. పాఠశాలకు అవసరమైనటువంటి తరగతి గదులను మౌలిక వసతులను ఎమ్మెల్యేతో చెప్పి మంజూరు చేయిస్తానని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగినటువంటి ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యా బోధన, భోజన వసతి కల్పించి పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందజేస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే వేయబడినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. కార్యక్రమంలో జడ్పిటిసి తోటకూరి అనురాధ ఎంపిటిసి రాపాక మౌనిక తాజా మాజీ సర్పంచ్ కానుగు కవితా బాలరాజు గౌడ్, మాజీ ఎస్ఎంసి చైర్మన్ తెలుగు దేశం పార్టీ ఆలేరు నియోజకవర్గం కోఆర్డినేటర్ రేపు బాల నర్సయ్య పాల్గొన్నారు.

# మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్టకి విచ్చేసిన ఎమ్మెల్యే





రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండంలంలోని సిరిపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీ నర్సు, ఎంపిటిసి సభ్యులు బడుగు రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వేంకట్ రాజీరెడ్డి, జినుకల ప్రభాకర్, టిపిసిసి బిసిసెల్ కన్వీనర్ పున్న రామలింగం టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాపోలు నర్సింహా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగి రెడ్డి మల్లారెడ్డి, సిరిగి రెడ్డి నర్సిరెడ్డి, అప్పం రామేశ్వరం,పున్న వెంకటేశం,పున్న అమరేందర్, ఆలయ కమిటీ సభ్యులు. అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## గురుకుల డిగ్రీ లెక్చరర్ ఫలితాలలో

# వలిగొండ వాసికి రాష్ట్ర మొదటి ర్యాంక్



వలిగొండ, మేజర్‌న్యూస్ః ఇటివల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గురుకుల డిగ్రీ లెక్చరర్ ఫలితాలలో రాష్ట్ర మొదటి ర్యాంక్‌ను వలిగొండ మండల పరిదిలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన మాసంపల్లి హరికృష్ణ తండ్రి శ్రీరాములు సాధించారు.ఈ సందర్భంగా పలువురు మాసంపల్లి హరికృష్ణను అభినందించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

# బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేరటి మల్లేష్‌కు ఘన సన్మానం



మునుగోడు, మేజర్‌న్యూస్ : బుదవారం బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన నేరటి మల్లేష్ యాదవ్ కు గురువారం మండల కేంద్రంలో దళిత సంక్షేమ సంఘం నాయకులు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా దళిత సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ బిసి కుల గణన తోపాటు ఎస్సీ వర్గీకరణకు తమ సంఘం మద్దతు గా నిలవాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దేశవ్యాప్తంగా కులగనన నిర్వహిస్తామని రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను గుర్తు చేశారు. చట్టసభలో ఎస్సీ ఎస్టీ బీసీ లకు తగినంత రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు సాధన సమితి ఐపవర్ కమిటీ సభ్యులు జీడిమడ్ల బాబు, ఐఎస్ఓ రాష్ట్ర నాయకులు పందుల రవితేజ, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం నాయకులు జీడిమడ్ల సునీల్ సులేమాన్, ఎమ్మార్పీఎస్ నాయకులు దుబ్బ అనిల్, దళిత సంఘాల నాయకులు పందుల లింగస్వామి, జీడిమడ్ల సురేందర్, కురుమూర్తి సందీప్, ఊరుపక్క వంశీ తదితరులు పాల్గొన్నారు.

# డిటివోను కలసిన ట్రాస్మా యాదాద్రిభువనగిరి జిల్లా కమీటి



భువనగిరి మేజర్‌న్యూస్ః ఇటివల నూతనంగా యాదాద్రిభువనగిరి జిల్లాకు బదిలిపై వచ్చిన డిటివో శాంప్రసాద్‌ను యాదాద్రిభువనగిరి జిల్లా ట్రాస్మా కమీటి కలసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ సందర్భంగా గ్రాస్మా జిల్లా అధ్యక్షులు జలంధర్‌రెడ్డి మాటలాడుతు కమీటి ఆద్వర్యంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగినదని తెల్పారు.

# పేద కుటుంబానికి బియ్యం అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని 1వ వార్డుకు చెందిన గడ్డం యాదగిరి కొద్ది రోజుల క్రితం మరణించారు.కుటుంబ పెద్ద దిక్కు కోల్పోయిన గడ్డం యాదగిరి కుటుంబీకులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నదని వార్డులో పర్యటిస్తున్న సందర్భంగా ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజ్ గౌడ్ దృష్టికి స్థానిక బిజెపి నాయకులు తీసుకురాగా తక్షణమే స్పందించిన నాగరాజు గౌడ్ వారి ఇంటికి చేరుకొని సమస్యలను అడిగి తెలుసుకొని ఎంపీటీసీ దంపతులు తమ వంతు సహాయంగా వారి కుటుంబానికి 50 కిలోల బియ్యంను అందజేసినారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు నరేందర్ గౌడ్, పెరమళ్ళ శ్రీరామ్, మునగాల శ్రీనివాస్ ఆచారి, పందుల వీరేశం, పందుల నరేష్, శిరిగమల్ల హరిబాబు, మహమ్మద్ సాజిద్, మునుగోటి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# క్లైమెట్ ఇంపాక్ట్‌ను అందించనున్న ఎంఐఎఫ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: పన్నెండు స్టార్టప్లు కలసి వినూత్నమైన ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల నిర్వహణ పరిష్కారాలను కొత్త వ్యాపార నమూనాలుగా మార్చాయి. గత 12 నెలల్లో ఏకంగా 124,360 టన్నుల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను ఆదా చేశాయి. ఈ స్టార్టప్లు జనవరి 2023లో 'ఇన్నోవేషన్ ఇన్ ప్లాస్టిక్స్: ది పొటెన్షియల్ అండ్ పాసిబిలిటీస్' ప్లేబుక్లో ప్రదర్శించబడిన మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్ ప్లాస్టిక్ పోర్ట్ ఫోలియోలో భాగం. ఎంఐఎఫ్ దీనిని, ఇతర డేటా పాయింట్లను ప్లాస్టిక్ ప్రోగ్రామ్ రౌండప్ 2023-24లో విడుదల చేసింది. ఇది ఒక రోజంతా జరిగే కార్యక్రమం ఇక్కడ జరుగుతోంది. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ విలువ గొలుసులో ఎంఐఎఫ్ కేంద్రీకృత జోక్యం ప్రభావాన్ని ఈ స్టాక్-టేకింగ్ సమీక్షించింది. ఇది ప్లాస్టిక్ సమస్యను పరిష్కరించడానికి ఆవిష్కర్తలకు అవకాశాలను అందిస్తుంది.

ఎంఐఎఫ్ ప్లేబుక్ ప్రకారం, భారతదేశ ప్లాస్టిక్ వినియోగం పెరుగుదల ఆందోళనకరంగా ఉంది. 2016-17లో 14 మిలియన్ టన్నుల నుండి 2019-20లో 20 మిలియన్ టన్నులకు పెరిగింది. అదే సమయంలో, ప్లాస్టిక్ వ్యర్థాల ఉత్పత్తి కూడా రెండింతలు పెరిగింది. మరింత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఏటా 3.4 మి లియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నప్పటికీ, భారతదేశం కేవలం 30% మాత్రమే రీసైకిల్ చేస్తోంది. ఈ నేపథ్యంలో, ప్లాస్టిక్ వ్యర్థాల సవాలును పరిష్కరించడానికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడం లో ఎంఐఎఫ్ మద్దతు ఉన్న స్టార్టప్లు ఎలా గణనీయమైన పురోగతి సాధించాయో తెలుసుకోవడం ఆశ్చర్య దాయకంగా ఉంటుంది. మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు హర్ష్ మారివాలా మాట్లాడుతూ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ ఇన్నోవేషన్ ప్రయాణంలో ఎంఐఎఫ్ ముందంజలో ఉంది. వినూత్నత పట్ల మా నిబద్ధత స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక సవాళ్లను గుర్తించడానికి, పరిష్కరించేందుకు మమ్మల్ని నడిపిస్తోంది. ప్లాస్టిక్ సమస్యను పరిష్కరిం చడంలో మనం ముందుకు సాగుతున్నప్పుడు ఈ చొరవ భారతదేశానికి గేమ్-ఛేంజర్గా ఉంటుంది. వాస్త వానికి, పెట్టుబడికి మించిన నిర్వహణ వాతావరణాన్ని అందించడం ద్వారా, ప్రపంచంలోని మిగిలిన ప్రాంతాలకు కూడా అందించడానికి వీలుగా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కోసం ఒక నమూనాను రూపొందించ గల మని నేను నమ్ముతు న్నాను అని అన్నారు.

# హైదరాబాద్‌లో మన యాత్రి యాప్ ప్రారంభం

**▶▶ తొలిసారిగా నగరంలో జీరో-కమీషన్ ఆధారిత ఆటో, క్యాబ్ యాప్ ▶▶ డ్రైవర్లను శక్తివంతం చేయడం, నగర ప్రయాణాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా హైదరాబాద్ సొంత మొబిలిటీ యాప్ ▶▶ 25వేల మందికి పైగా డ్రైవర్లతో హైదరాబాద్ రవాణా మరింత సుఖవంతం**

హైదరాబాద్,మేజర్ న్యూస్ : నగరంలోని జనాభా అవసరాలకు తగినట్లు సామాజిక ప్రభావం చూపేలా మనయాత్రి యాప్ సాంకేతికతను ఎలా ఉపయోగించుకుంటుందో టీ హబ్ సీఈఓ మహంకాళి శ్రీనివాసరావు చెప్పారు.

ఆటోలు, క్యాబ్ ల కోసం హైదరాబాద్ సొంత కమ్యూనిటీ ఆధారిత బుకింగ్ యాప్ 'మన యాత్రి'ని గురువారం టి హబ్లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ ప్రతినిధులు, డ్రైవర్ల యూనియన్ల సభ్యులు, సాంకేతిక నిపుణులు పలువురు పాల్గొన్నారు. ఓఎన్డీసీ నెట్ వర్క్ లో భాగమైన ఈ యాప్ కు బెంగళూరులోని నమ్మ యాత్ర విజయం సాధించిన స్ఫూర్తితో టీ-హబ్ లోని హైదరాబాద్ బృందం నుంచి ఇన్ పుట్స్, సపోర్ట్ తో అదే సంస్థ ఈ యాప్ ను రూపొందించింది. హైదరాబాద్ ప్రజలకు సరసమైన,సౌకర్యవంత మైన రవాణాను అందించడంతో పాటు డ్రైవర్ల సంపాదనను మరింతగా పెంచడానికి సాధికారత కల్పించడం ద్వారా హైదరాబాద్ నగర రవాణాలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని మన యాత్రి యాప్ లక్ష్యంగా పెట్టుకుంది. టీజీపీడబ్ల్యు యూనియన్ అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ మన యాత్రి బృందా నికి కృతజ్ఞతలు తెలిపారు. ఇది గిగ్ వర్క్లో సరికొత్త ప్రమాణాలను ఏర్పరుస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ రవాణా కమిషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ మాట్లాడుతూ, నగరంలోని డ్రైవర్లకు ఒక సంతోషకరమైన వాతావరణాన్ని ఏర్పరచాల్సిన అవసరం ఉందన్నారు. సమాజాన్ని, ప్రభుత్వాన్ని, బజారును ఒకేతాటి మీదకు తెచ్చి ప్రజల రవాణా అవసరాలు తీరుస్తున్నందుకు మనయాత్రిని ఐఎస్బీ డీన్ మదన్ పిల్లుట్ల అభినందించారు. ఓఎన్డీసీ (ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్)లో భాగమైన మన యాత్రి జస్పే టెక్నాలజీస్ నిర్మించిన నమ్మ యాత్రి మొబిలిటీ యాప్స్ కుటుంబానికి చెందినది. ఈ యాప్ల ద్వారా 2.1 లక్షల మందికి పైగా డ్రైవర్లు, 50 లక్షల మందికిపైగా కస్టమర్లకు 2.7 కోట్ల ట్రిప్పులతో సేవలు అందించారు. డ్రైవర్లు ఇప్పటి వరకు రూ.420 కోట్లకు పైగా కమీషన్ ఇవ్వక్కర్లేకుండా సంపాదించారు. మన యాత్రి కుటుంబపు అత్యుత్తమ యాప్ లను తీసుకొచ్చి హైదరాబాద్ ప్రజల అవసరాలకు అనుగుణంగా కస్టమైజ్



చేసేందుకు టీ-హబ్ తో కలిసి పనిచేస్తోంది. ఈ యాప్ స్పెషల్ జోన్ పికప్ లు, ఫస్ట్, లాస్ట్ మైల్ కనెక్టివిటీ కోసం మెరుగైన వినియోగదారు అనుభవాన్ని అందిస్తుంది. ఈ సందర్భంగా ఓఎన్డీసీ సీఈఓ టి. కోషి మాట్లాడుతూ,హైదరాబాద్ సంస్కృతి, ఇక్కడి సాకేంతిక నిపుణులకు మన యాత్రి సరిగ్గా సరిపోతుంది. దీనికి మద్దతు ఇస్తున్నందుకు మేమెంతో ఆనందిస్తున్నాం. ఇది సమీకృత డిజిటల్ ఆర్థికవ్యవస్థకు దోహదపడుతుంది. ఓఎన్డీసీ నెట్వర్క్లో ఉన్న మనయాత్రి నగర రవాణా వ్యవస్థను సమూలంగా మార్చడంలో ఓపెన్ నెట్వర్కుల శక్తికి ఉదాహరణగానిలుస్తుంది అన్నారు. జస్ పే సంస్థలో చీఫ్ గ్రోత్ ఆఫీసర్ ఎంఎస్ షాన్ మాట్లాడుతూ, మనయాత్రి అనేది కేవలం ఒక యాప్ మాత్రమే కాదు. ఇది హైదరాబాదీ డ్రైవర్లు, పౌరుల జీవితాలను మెరుగుపరిచే ఒక ఉద్యమం. టెక్నాలజీని వాడుకోవడం ద్వారా హైదరాబాద్ రవాణాను మరింత సమర్థంగా చేయడమే మా లక్ష్యం అన్నారు.మనయాత్రి ఇప్పటికే హైదరాబాద్లో 25వేల మందికి పైగా డ్రైవర్లను చేర్చుకుంది. మరో లక్ష మందిని రాబోయే మూడు నెలల్లో చేర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది పూర్తిగా స్థానిక యాప్ కావడంతో డ్రైవర్లకు అధిక సంపాదన, గౌరవం, స్వేచ్ఛ లభిస్తాయి. హైదరాబాద్ రవాణా వ్యవస్థను నిరంతరాయంగా, సమర్థంగా, తయారు చేయడానికి ఇది కట్టుబడి ఉంటుంది. ఇది పౌరుల రవాణా అనుభవాన్ని పెంచుతుంది. ఇది కేవలం ప్రాంతాలను కలపడమే కాదు.. ప్రజలనూ కలువుతుంది. సమాజ బంధాలను పెంపొందిస్తుంది.

# స్పిరిట్జ్ అచీవర్స్ అవార్డులను సొంతం చేసుకున్న అమెరికన్ బ్రూ క్రాఫ్ట్స్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : బ్రూలకు ప్రసిద్ధి చెందిన ప్రముఖ బ్రూయింగ్ కంపెనీ, అమెరికన్ బ్రూ క్రాఫ్ట్స ప్రైవేట్ లిమిటెడ్, 10వ ఎడిషన్ స్పిరిట్జ్ కాన్క్లేవ్, అచీవర్స్ అవార్డ్స సాధించామని వెల్లడించింది. లిక్విడ్ టేస్టింగ్ కోసం ఫ్లయింగ్ మంకీ గోల్డ్ను పొందితే , ప్యాకేజింగ్ కోసం సిల్వర్ను బ్లాక్బస్టర్ అల్ట్రా లాగర్ పొందింది. ఎబిసిఎల్ యొక్క పోర్ట్ఫోలియోకి తాజా జోడింపు, ఫ్లయింగ్ మంకీ. లిక్విడ్ టేస్టింగ్ కోసం ఇది గోల్డ్ అవార్డు పొందటంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. సూక్ష్మ అంశాలను సైతం ఖచ్చితమైన శ్రద్ధతో తీర్చిదిద్దటంతో పాటుగా అత్యుత్తమ పదార్థాలను మాత్రమే ఉపయోగించి రూపొందించబడిన ఫ్లయింగ్ మంకీ అసమానమైన రుచి అనుభవాన్ని అందిస్తుంది. దీని సంక్లిష్టమైన రుచి ఔత్సాహికులు మరియు వ్యసనపరుల నుండి విస్తృతమైన ప్రశంసలను పొందింది. బ్లాక్బస్టర్ అల్ట్రా లాగర్, ఎబిసిఎల్ యొక్క మరొక అద్భుతమైన సృష్టి, ప్యాకేజింగ్ కోసం ఇది సిల్వర్ అవార్డును గెలుచుకుంది. దాని ఐకానిక్ బ్రాండింగ్ మరియు వినూత్న ప్యాకేజింగ్ డిజైన్ కోసం వేడుక చేస్తున్న , బ్లాక్ బస్టర్ అల్ట్రా లాగర్ చూడగానే ఆకట్టుకునేలా ఉండటం తో వినియోగదారులను ఆకర్షిస్తుంది. దీని ప్యాకేజింగ్ మద్యపాన అనుభవాన్ని మెరుగుపరచడమే కాకుండా సృజనాత్మకత మరియు నైపుణ్యం పట్ల ఎబిసిఎల్ యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా అమెరికన్ బ్రూ క్రాఫ్ట్స ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగేంద్ర తాయా మాట్లాడుతూ, స్పిరిట్జ్ అవార్డ్స్లో ఇటువంటి ప్రతిష్టాత్మకమైన ప్రశంసలు అందుకోవడం నిజంగా గౌరవంగా భావిస్తున్నాము. ఈ అవార్డులు మా టీమ్కు బ్రూయింగ్ ఎక్సలెన్స్పై ఉన్న అచంచలమైన అంకితభావాన్ని మరియు ప్రతి సిప్ తో అసాధారణమైన నాణ్యతను అందించడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతున్నాయి. బ్రూయింగ్ ల్యాండ్స్కేప్లో శ్రేష్ఠత మరియు ఆవిష్కరణలతో కూడిన ఈ ప్రయాణాన్ని కొనసాగించడానికి మేము ఎదురుచూస్తున్నాము, ఎల్లప్పుడూ అంచనాలను అధిగమించడానికి ప్రయత్నిస్తాము. నాణ్యత, వినూత్నమైన బ్రూలు, ప్యాకేజింగ్ డిజైన్ మరియు గొప్ప అనుభవానికి సంబంధించిన కొత్త ప్రమాణాలను నిర్దేశించనున్నాము. అని అన్నారు .

## కొండా విశ్వేశ్వర రెడ్డి చేతుల మీదుగా మోమిన్ పేట వింటేజ్ సెంట్రల్ స్కూల్‌లో సైన్స్ ఫేర్ ప్రారంభం





హైదరాబాద్, మేజర్ న్యూస్:వికారాబాద్ జిల్లా మోమీన్ పేట వింటేజ్ సెంట్రల్ స్కూల్‌లో సైన్స్ ఫేర్ కు ముఖ్య అతిథి గా విచ్చేసిన చేవెళ్ల మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల చదువుతో పాటు ఆరోగ్యం మరియు పరిశుభ్రత చాలా ముఖ్యం అని అన్నారు. ప్రతి యొక్క విద్యార్థి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయన తెలిపారు. భారతదేశంలో విద్యా రంగం అభివృద్ధి చెందాలంటే ప్రధాన మంత్రి మోడి వల్లనే సాధ్యం అవు తుందని అన్నారు. కాబట్టి ఈసారి మోడి ని గెలిపించుకునే బాధ్యత మ నందరిపై ఉన్నదనీ తెలిపారు. ఈ సందర్భంగా మోమీన్ పేట లోని ప్రభుత్వ పాఠశాలలో పలువురు ప్రతిభ కనబరిచినవిద్యార్థులకు జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ తరవున స్కాలర్‌షిప్ లను అందజేశారు. ఈ కార్యక్రమం లో స్కూల్ కరెస్పాండెంట్ శ్రీధర్ రెడ్డి, శ్రీమతి అనిత శ్రీధర్ రెడ్డి, ప్రిన్సిపాల్మల్లికార్జున్, మాజీ ఉపాధ్యాయుడు మల్లయ్య, ఉపాధ్యాయులుతో పాటు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ విజయం ఖాయం

**- బీజేపీకి ఒంటరిగా 370 సీట్లు పక్కా - తెలంగాణాలోని 17 సీట్లు బీజేపీకే.. - మూడోసారి మోడీనే ప్రధానమంత్రి**



హైదరాబాద్, మేజర్ న్యూస్: లోక్‌సభ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ విజయం ఖాయమని, వరుసగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అవుతారని భారతీయ జనతా పార్టీ ఉమెన్ పాలసీస్, రీసెర్చ్ ఇన్చార్జ్, (2019లోక్‌సభ ఎన్నికలలో నేషనల్ మేనిఫెస్టో కమిటీ సభ్యురాలు) కరుణా గోపాల్ వర్తకవి తెలిపారు. బీజేపీకి ఒంటరిగా 370 సీట్లు వస్తాయన్నారు. ఎన్డీఏకు 400 లోక్‌సభ స్థానాలు దాటుతాయన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణాలో మొత్తం 17 సీట్లు గెలుస్తామన్నారు. జాతీయ వృద్ధికి అనుగుణంగా రాష్ట్రం సజావుగా హైవేలు, మెట్రోలు, విమానాశ్రయాలు, ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, సుపరిపాలన,భీమా, జీవన నాణ్యత తదితర మౌలిక సదుపాయాలను పొందవచ్చన్నారు. జాతీయ పథకాలన్నీ సజావుగా అమలవుతాయని ఉద్ఘాటించారు.

## సైన్స్ దినోత్సవం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : డ్రీమ్స్ కిడ్స్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ వేణు గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# మంచినీటి కోసం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ముషీరాబాద్ నియోజకవర్గంలోని బోలకపూర్ డివిజన్లో ముషీరాబాద్ పీఎస్ పక్కన మూడు కోట్ల ఆరు లక్షల వ్యయంతో మంచినీటి పైపులైన్ పనులను ప్రారంభించిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ , స్థానిక డివిజన్ కార్పొరేటర్ గౌసుద్దీ:, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జైసింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ వైసీను, ముషీరాబాద్ డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి ఆకుల అరుణ్ కుమార్, మహ్మద్ అలీ, శంకర్ గౌడ్, శివ ముదిరాజ్, శ్రీధర్ చారి, ముచ్చ కుర్తి ప్రభాకర్, ఆర్ శ్రీనివాస్, మక్బూల్, జబ్బార్, దీన్ దయాల్ రెడ్డి, సదా ముదిరాజ్, నర్సింగ్ రావు, కే యం సాయి, శ్రీనివాస్, దస్తగిరి, వెంకటేష్, క్రిష్ణ, గోరఖ్నాథ్, ప్రవీణ్, ఉమారాణి, సంధ్యారాణి, స్రవంతి, మేరీ, జలమండలి అధికారులు మేనేజర్ రామకృష్ణ, డీజీఎం మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృాఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ – బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృాఎష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృాఎతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృాఎద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది. ఆ బాధలు ఏంచేస్తే పోతాయో లక్ష్యం నిర్ణయించుకోవాలి. బాధలు లేని సమాజం కోసం పాటు పడాలి. ఏదీ తనంత తానై నీదరికిరాదు శోధించి సాధించాలి అదే ధీరగుణం అంటాడు శ్రీశ్రీ. అందుకే ఆదర్శ సమాజ నిర్మాణానికి అందరం అంకితమవుదాం. అలిశెట్టి ప్రభాకర్ అన్నట్టు అన్నం ముద్దలాంటి ఆశయాన్ని అందరం కలిసి, పంచుకుందాం. యుద్ధరంగమైన జీవితాన్ని ఒక్కటిగానే ఎంచుకుందాం.

# జీఎస్‌టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః జీఎస్‌టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలుపుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్‌టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. బీడీ పరిశ్రమ దివాళా తీసి లక్షలాదిమంది బీడీ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడతారు. పాత పన్నుల విధానంలో 18శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఇప్పుడు 28శాతానికి పెరగడం వలన అమ్మకాలు పడిపోతాయి. పరిశ్రమలు మూతపడతాయి. కాబట్టి బీడీ పరిశ్రమను జీఎస్‌టీ నుండి మినహాయించాలనే కోరిక సమంజసమైనదే. ఒకప్పుడు పాలకులు చిన్న పరిశ్రమలను పెద్ద పరిశ్రమల పోటీ నుండి కాపాడేందుకు ప్రత్యేకమైన పన్ను రాయితీలు ఇచ్చేవారు. ఇప్పుడు టర్నోవర్‌ను నామమాత్రంగా పెంచి పన్ను భారాల నుండి మినహాయింపు లేకుండా చేశారు. పన్నుల భారం, కార్పొరేట్ సంస్థల పోటీ తట్టుకోలేక పరిశ్రమలు మూతపడతాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరొకవైపు జీఎస్‌టీ అమలు వలన లక్షల ఉద్యోగాలు వస్తాయని ఊదరగొడుతున్నారు. పాలకులు నిరుద్యోగులను భ్రమలకు గురిచేస్తున్నారు.

దేశంలో ఇప్పటికి 60శాతం మందికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి పనిచేస్తున్నారు. ఈ రంగం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. పంటలకు గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జీఎస్‌టీ వ్యవసాయ రంగాన్ని కూడా విడిచిపెట్టలేదు. గతంలో అన్ని రకాల ఎరువుల మీద వ్యాట్ 5శాతం మాత్రమే ఉండేది. వస్తుసేవల పన్నులు అమలు అయితే అదనంగా 7శాతం పన్ను పెరుగుతుంది. అదే స్థాయిలో ఎరువుల ధరలు కూడా పెరుగుతాయి. క్రిమి సంహారక మందుల మీద 18శాతానికి పన్నులు పెరుగుతాయి. గోరుచుట్టుపై రోకటిపోటులాగా ఇప్పుడు జీఎస్‌టీ పన్నుల వలన రైతు నెత్తిన అప్పులు పెరుగుతాయి. ప్రజలెవ్వరూ కోరకుండా పన్నుల విధానాలలో పాలకులు మార్పులు ఎందుకు చేస్తున్నారు? అసలు దేశమంతా ఒకే పన్ను పద్ధతి పాటించాలని ఎవరు బలవంత పెట్టారు? కేంద్ర పాలకులు కార్పొరేట్ శక్తుల పంచన చేరారు. ముందు రిటైల్ రంగంలో సంస్కరణలు చేశారు. వాల్‌మార్ట్ లాంటి సంస్థలకు స్వదేశీ గుత్త సంస్థలకు తలుపులు తెరిచారు.

కార్పొరేట్ పంజరంలో చిక్కిన అధికార పార్టీ చిలుకలు ఒకే దేశం ఒకే పన్ను ఉండాలనే చిలుక పలుకులు పలికారు. ప్రజలకు లాభం జరుగుతుందని ప్రచారం చేశారు. ఏకాభిప్రాయ సాధన పేరుతో అనేక ప్రయత్నాలు చేసి, పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ద్వారా ఒకే పన్ను ఆమోదింపజేసుకున్నారు. ఫెడరల్ వ్యవస్థపై వేటు వేశారు. గతంలో పన్నుల వ్యవస్థ కేంద్రం చేతిలో ఉండాలా రాష్ట్రం చేతిలో ఉండాలా అని రాజ్యాంగ నిర్మాతలు చర్చించి ప్రత్యక్ష పన్నులు కేంద్రం, పరోక్ష పన్నులు రాష్ట్రాలకు హక్కు భుక్తం చేశారు. ఒకే పన్ను విధానం రావడంలో కేంద్రం ముందు రాష్ట్రాలు సాగిలపడే పరిస్థితి వచ్చింది. వస్తుసేవల పన్నును నిర్ణయించడానికి జీఎస్‌టీ కౌన్సిల్ ఏర్పడింది. గతంలో పరోక్ష ప్రత్యక్ష పన్నుల వసూలు ఉండేది. ఇప్పుడు మొత్తం పన్నులను మూడు కేటగిరీలుగా విభజించి పన్నులు వేయాలని నిర్ణయించారు. జీఎస్‌టీ సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రి తారక రామారావు కొత్తచట్టం వలన రూ. 11వేల కోట్ల భారం తెలంగాణపై పడుతుందని తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఇన్ని భారాలు పడితే దేశ ప్రజలపై ఎంత భారం పడుతుందో తలుచుకుంటేనే కడుపు తరుక్కుపోతోంది. ముందూ వెనకా ఆలోచించకుండానే టీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రం అడిగిందే తడవుగా జీఎస్‌టీని ఆమోదించిన ఫలితంగా ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు పడుతున్నాయి. వస్తుసేవల పన్ను విధానంలో మార్పులు జరగాలంటే కేంద్రానికి ఇష్టం లేకుండా ఏదీ జరగదు. కౌన్సిల్‌లో 75శాతం మంది ఆమోదిస్తేనే అమలు జరుగుతుంది. కానీ మొత్తం రాష్ట్రాల ఓటు విలువ 66.6శాతం మాత్రమే. అందుకే టీఆర్ఎస్ ప్రభుత్వం చేతిలో ఉన్న హక్కును పోగొట్టుకొని, బీడీ పరిశ్రమకు మిషన్ భగీరథకు పన్ను మినహాయించాలని కోరడం అత్యంత విచారకరం. జీఎస్‌టీ అమలు కాకముందే రాష్ట్రాల మీద కేంద్రం పెత్తనం పెరిగింది. భవిష్యత్‌లో ఇంకా పెరుగుతుంది. తెలంగాణలో పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశామని బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వాస్తవాలు ఏమిటో బయటపెట్టారు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏంలాభం? జీఎస్‌టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ ః ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృాఎషి మొత్తం ప్రకృాఎతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృాఎప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

దిక్కుతోచక రైతులు పంటలను తగుల బెట్టుకోవడం, మార్కెట్ యార్డుల వద్ద ధర్నాలు చేయడం మాత్రమే చూసిన దేశానికి తొలిసారిగా 'సమ్మె' సెగను చూపించారు మహారాష్ట్ర రైతులు. లక్షలాది లీటర్ల పాలను బజారులో పారించి, టన్నుల కొద్ది కూరగాయలను వీధుల్లో కుమ్మరించి, వేలాది గేదెలతో రహదారులను దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా చేశారు మధ్యప్రదేశ్ రైతులు. వీళ్లేం చేస్తారులే అన్న అధికారుల అలసత్వానికి, ప్రభుత్వ అహంకారానికి తిరుగుబాటు రుచి చూపించారు తెలంగాణ రైతులు. వీరందరికంటే ముందు మోడీ స్వరాష్ట్రంలోనే ఈ పోరాటాలకు శ్రీకారం చుట్టారు గుజరాత్ రైతులు. దేశం నడిబొడ్డున మన ప్రభుత్వాల చేతకాని తనాన్ని ఎలుగెత్తి చాటారు తమిళ రైతులు. కానీ మన ప్రభుత్వాలేం చేస్తున్నాయి. ఆవేదన ఆపుకోలేక సమ్మెకు దిగిన రైతును నిర్ధాక్షిణ్యంగా నిర్బంధించింది మహారాష్ట్ర ప్రభుత్వం. గుండె మంటను తట్టుకోలేక రోడ్డెక్కిన రైతుకు "తూపాకీ గుండ్ల"తో సమాధానం చెప్పింది మధ్యప్రదేశ్ ప్రభుత్వం. కడుపు మండి కండ్లు తెరిపించే ప్రయత్నం చేసిన రైతుకు సంకెళ్ళు వేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇంతకీ వీరు చేసిన నేరమేమిటి..? ప్రభుత్వాలే ప్రకటించిన ఉచిత విద్యుత్, సాగునీరు కావాలన్నారు. రుణమాఫీని గుర్తుచేసారు. పాల ధరను పెంచమన్నారు. చేసిన కష్టానికి, పెట్టిన పెట్టుబడికి తగిన ధర అడిగారు. ప్రజాస్వామ్యంలో వారికి ఆ మాత్రం హక్కులేదా..? కాళ్ళకింద నేల కరిగిపోతుంటే, రెక్కల కష్టం నక్కల పాలవుతుంటే రైతులేం చేయాలి పోరాడటం తప్ప...!

నేటికీ మనది వ్యవసాయ దేశం. 70శాతం మంది ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఆ ప్రజలనే పట్టించుకోని ఈ ప్రభుత్వాలనేమనాలి. గతంలో రైతులకు చేతల్లో ఏమీ చేయకపోయినా కనీసం మాటల్లోనైనా రైతే దేశానికి వెన్నెముక అనీ, జై జవాన్.. జైకిసాన్.. అని నినదించేవారు ఏలికలు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వంలో ఆ మాత్రం ప్రస్తావన కూడా కనిపించకపోవడం ఈ ప్రభుత్వ వైఖరిని చెప్పకనే చెవుతోంది. అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోల్లో తప్ప అధికారంలోకొచ్చాక రైతుల ఊసే మరిచిపోయారు. రైతులకు రుణమాఫీ అన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ అప్పునపడ్డ రైతులెందరూ, రుణ విముక్తి కలిగించింది ఎందరికీ..? ప్రపంచంలోనే అత్యధిక ఉత్పత్తి చేసే మన మిర్చి రైతుల హాహాకారాలను ఎవరు పట్టించుకున్నారు...? వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్న కార్పొరేట్ కంపెనీలకు, భూస్వాములకు, వాణిజ్య బ్యాంకుల ద్వారా వేల కోట్ల పంట రుణాలనిచ్చిన ఈ ప్రభుత్వాలు పేద రైతులను మాత్రం ప్రయివేటు రుణాల బారిన పడేసి ఆత్మహత్యల పాలు చేశాయి. దేశంలో 70శాతం ప్రజల జీవన్మరణ సమస్యను దాచిపెట్టి అభివృాఎద్ధి గురించి మాట్లాడటం కాన్సర్ వుండుకు ప్లాస్టర్ వేయడమే.... అది గాయాన్ని కనిపించనీయదు కానీ మాన్పించలేదు కదా..!


అది తెలంగాణ కావొచ్చు, ఆంధ్రా కావొచ్చు, కేంద్రం కావొచ్చు... ఇలాంటి ప్రభుత్వాలన్నీ రైతును ఆత్మహత్య తప్ప గత్యంతరం లేని స్థితికి నెట్టి, వ్యవసాయాన్ని నిరుత్సాహపరచి భూమికి దూరం చేయడమే లక్ష్యంగా సాగుతున్నాయి. వివిధ శక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం రకరకాల పద్ధతుల్లో భూఆక్రమణే ఏకైక అజెండాగా కదులుతున్నాయి. ఈ తెర వెనుక కుట్రల ఫలితమే నేటి రైతాంగ సంక్షోభం. కానీ అంతిమంగా ప్రజలే నిర్ణేతలన్న విషయాన్ని నేతలు గుర్తుంచుకోవాలి. "భూమి గుండ్రంగా ఉంది. తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరగడం వలన పగలు, రాత్ర ఏర్పడుతున్నాయి" అని చెప్పినందుకు శాస్త్రవేత్తలకు మరణదండన విధించిన చరిత్ర మన పాలకవర్గాలది. ఎందుకంటే భూమి తమ చుట్టూ తిరగాలనీ, తమ గుప్పిట్లో ఒదగాలని వారి కోరిక.. కానీ అది సాధ్యమా..?

# ఇదేనా సుపరిపాలన ?

నడిగూడెం, మేజర్‌న్యూస్ ః ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తరప్రదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో "రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

# ఆలయంలో నిత్యారాధనలు



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం లో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్ర యుక్తంగా సాగాయి హరిహ రులను ఆరాధిస్తూ మొక్కు లు చేపట్టారు. వేకువజా మున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదిం చారు. ఉత్సవమూ ర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ప్రధానాల యంలో సుదర్శన నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 20,88,675.

# సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి ఉత్సవాలలో భాగంగా గురువారం నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద నిర్వహిం చిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ సామాజిక సంఘసేవకర్త మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక గురువు అని అన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రనాయక్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, అధ్యక్షులు అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎంపీపీ జెడ్పిటిసి లక్ష్మయ్య వార్డు కౌన్సిలర్ ప్రదీప్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ నాయక్ బంజారా ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు జగన్ సింగ్ గిరిజన ఉద్యోగ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సక్రు నాయక్, బంజారా సేవా సంఘం రాష్ట్ర నాయకులు ప్రేమా నాయక్, జనరల్ సెక్రెటరీ బిక్కు నాయక్, జిల్లా లీగల్ అడ్వైజర్ నాగార్జున నాయక్, కార్మిక సంఘం అధ్యక్షులు నగేష్, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ మాతృ నాయక్, జిల్లా అధికారులు ఈ ఈ శ్రీనివాస్ నాయక్, సిపిఓ మాన్య నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గృహ నిర్మాణ శాఖ పీడీ, ఇన్చార్జి డిటిడబ్ల్యు రాజ్ కుమార్ అధ్యక్షత వహించారు.

# నత్తనడకన కొనసాగుతున్న కస్తుర్బాగాంధీ

## విద్యాలయ భవన నిర్మాణ పనులు



తిరుమలగిరిసాగర్ మేజర్ న్యూస్ః నత్తనడకన కొనసాగుతున్న కస్తుర్బాగాంధీ విద్యాలయ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్ అన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కస్తుర్బాగాంధీ విద్యాలయం భవన నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయ భవన నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని, పనులు ప్రారంభించి మూడేళ్లు కావొస్తున్నా నేటికి పనులు పూర్తికాలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొత్త భవనం నిర్మాణ పనులు శరవేగంగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల కార్యదర్శి రంగానాయక్, ఉపాధ్యక్షులు గణేష్, మండల కమిటీ సభ్యులు బ్రహ్మం గోపి సర్దార్ గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతా

### – ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ మేజర్‌న్యూస్ : నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. గురువారం దేవరకొండ మండలంలోని కట్టకొమ్ముతాండలో 5 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అదేవిధంగా గుడ్డిలచ్యతండాలో 5 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డును అదేవిధంగా ముదగొండ గ్రామంలో 5 లక్షల సీసీ రోడ్డును, 6 లక్షలతో చేపట్టే పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. అదేవిధంగా జరుపుల తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ప్రారంభించారు. అదేవిధంగా 5 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డును ప్రారంభించారు. పాత్ లవత్ తండాలో 5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. పడమటిపల్లి జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మనం మన బడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన క్యాలెండర్‌ను ప్రారంభించారు. బండ మీద తంగాలో 5 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే బాలునాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జానీ యాదవ్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ దేవేందర్, ఎంపిడీఓ సుదర్శన రెడ్డి, పీఆర్ ఏఈ శంకర్ ముదిగొండ, ఎంపిటిసి జీవన్ రెడ్డి, పడమటిపల్లి ఎంపిటీసీ పర్వతాలు, పల్లా దేవేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, వలమల్ల ఆంజనేయులు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, శివయ్య, నార్య నాయక్, సత్యం, బాలు, సర్వసత్యీ నాయక్, కొటేస్, రాజు, పాండు నాయక్, గోవిందు, వరుణ్ తదతరులున్నారు.







# ది రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్ అండ్ సైన్స్ ఫెయిర్ వేడుకలు

### – విద్యార్థులు తల్లిదండ్రులకు, పాఠశాలకి పేరు తేవాలి – డైరెక్టర్ కాజ నవాజ్, ప్రిన్సిపాల్ వీరేశం







చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్, సైన్స్ ఫెయిర్ వేడుకలు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కాజ నవాజ్, ప్రిన్సిపాల్ వీరేశం మాట్లాడుతూ ఇలాంటి ఎక్స్పర్మెంట్స్ చేయడం వలన విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక బయటి ప్రపంచానికి తెలుస్తుందని అన్నారు. జిల్లాలోని ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు ముందంజలో ఉన్నారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు చేసిన పలు ఎక్స్పరిమెంట్స్ విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతో ఆకర్షించాయి. కురుమేడు ఎంపీటీసీ కుంభం. శ్వేతా శ్రీశైలం దంపతులు పలు స్టాల్స్‌ను పరిశీలించారు. తొమ్మిదో తరగతి విద్యార్థి పోల. హర్షిత మానవుని మెదడు (పుర్రె) గురించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వివరించారు. అదేవిధంగా మంకీ గన్ గురించి రైతులకు ఏ విధంగా పొలాలలో ఉపయోగపడుతుందో, పందుల బారి నుంచి ఎలా కాపాడుకోవాలో 8వ తరగతి విద్యార్థి పోల మనిదీప్ వివరించారు. ప్రజలు రోడ్లపై వెళ్లేటప్పుడు ట్రాఫిక్ నిబంధనల గురించి 4వ తరగతి విద్యార్థి కురుమేడు గ్రామానికి చెందిన కుంభం చేతన్ ఆదిర్య విపులంగా వివరించారు. అదేవిధంగా పేపర్ రీసైక్లింగ్ గురించి, ప్లాంట్ సెల్ గురించి, అనిమల్ సెల్ గురించి విద్యార్థులు వచ్చిన వారికి తెలిపారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు గురించి ఆసక్తిగా తిలకించారు. బస్సుల్లో వృద్ధులు, వికలాంగులు ఎక్కేటప్పుడు ఏ విధంగా ఈజీగా వెళ్లేటట్లు హైడ్రాలిక్ లిఫ్ట్ గురించి తొమ్మిదో తరగతి విద్యార్థి రేవంత్ విపులంగా వివరించి తెలిపారు. పలువురు విద్యార్థులు వివిధ రకాల ఎక్స్పరిమెంట్స్ చేసి రెయిన్బో స్కూల్లో పలువురుతో ప్రశంసలు అందుకున్నారు. ఈ ప్రోగ్రాం ను చూసిన తల్లిదండ్రులు వివిధ పార్టీల నాయకులు సీనియర్ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు కలమ్మ, శంకర్, యాదయ్య, పిఈటి రమేష్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

